**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

ప్రచురణార్థం/ ప్రసారార్థం : విజయవాడ,

**తేది : 20 మే, 2021.**

విశాఖ ఉక్కు ప్రయివేటీకరణను వ్యతిరేకిస్తూ రాష్ట్ర అసెంబ్లీలో ఏకగ్రీవంగా తీర్మానం ఆమోదించడం పట్ల భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) రాష్ట్ర కమిటీ హర్షం వ్యక్తం చేస్తున్నది. కేంద్ర ప్రభుత్వం ప్రయివేటీకరణను ఉపసంహరించుకునే వరకు అన్ని పార్టీలను కలుపుకొని కేంద్రంపై ఒత్తిడి తేవాలని కోరుతున్నది.

రాష్ట్ర బడ్జెట్ ఆశలమీద ఆధారపడి రూపొందించారు. కేంద్రం నుండి వచ్చే నిధులమీద ఎక్కువ ఆశలు పెట్టుకుంది. రాష్ట్ర ఆదాయ అంచనాలు ఎక్కువగా రూపొందించి దానికనుగుణంగా ఖర్చులు కేటాయించారు. ఆదాయాలు తగ్గితే బడ్జెట్‌లో కోతలుకోసే అవకాశాలు ఉన్నాయి. ఈ బడ్జెట్‌లో వాస్తవ ఆదాయాలను పరిగణలోనికి తీసుకోలేదు.

ఈ రోజు రాష్ట్ర అసెంబ్లీలో ప్రవేశపెట్టిన వ్యవసాయ మరియు రాష్ట్ర బడ్జెట్ వాస్తవాలను ప్రతిబింబించడం లేదు. వ్యవసాయానికి పెద్దపీట వేస్తున్నామని చెబుతున్నా ఆచరణలో వ్యవసాయ రంగానికి నిధులు కోతపెట్టారు. మార్కెట్ ఇంటర్‌వెన్షన్ స్కీముకు భారీగా నిధులు కోతలు పెట్టి కేవలం రూ.500 కోట్లు మాత్రమే కేటాయించారు. ధాన్యం, మొక్కజొన్న వంటి పంటలు కొనే నాధుడు లేక రైతాంగం విలవిలలాడుతుంది. కొనుగోలుచేసిన ధాన్యం డబ్బులు కూడా వెంటనే చెల్లించడం లేదు. ఈ పరిస్థితుల్లో ప్రభుత్వం మార్కెట్ ఇంటర్‌వెన్షన్ స్కీముకు నిధులు కోతపెట్టడమంటే రైతులను దళారీలకు అప్పజెప్పడమే. కో-ఆపరేటీవ్ సంస్థలకు పాలుపోసే పాడిరైతులకు లీటరుకు రూ.4లు బోనస్ చెల్లిస్తామని చేసిన వాగ్దానం ఈ బడ్జెట్‌లో కూడా అమలుకు నోచుకోలేదు.

అధికారంలోకి వస్తే సిపిఎస్ రద్దు చేస్తామని, పిఆర్‌సి అమలు చేస్తామని వాగ్దానం చేశారు. మూడో బడ్జెట్ ప్రవేశపెట్టినప్పటికీ సిపిఎస్ రద్దు గురించి ఒక్కమాట కూడా లేదు. పిఆర్‌సి అమలుకోసం ఎదురుచూస్తున్న ఉద్యోగులందరికీ రాష్ట్ర ప్రభుత్వం మొండిచేయి చూపింది. విద్యారంగానికి ఈ బడ్జెట్‌లో నిధుల కోతపెట్టారు. ఉన్నత విద్యారంగానికి నామమాత్రపు కేటాయింపులు చేశారు.

కోవిడ్ రెండవదశ తీవ్ర ప్రభావం చూపుతున్న నేపథ్యంలో రోగులకు ఉచిత వైద్యం అందించడానికి అవసరమైన బడ్జెట్ కేటాయించడం, ప్రజలందరికీ ఉచిత వ్యాక్సినేషన్ కోసం నిధులను కేటాయించాలి. అలాగే కోవిడ్ కర్ఫ్యూ వల్ల ఉపాధి కోల్పోయినవారిని, పేద, మధ్యతరగతి ప్రజలను ఆదుకోవడానికి బడ్జెట్‌లో ప్రత్యేకమైన నిధులు కేటాయించలేదు.

**(పెనుమల్లి మధు)**
రాష్ట్ర కార్యదర్శి